జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం | 10 | మార్చి | 2025 ◆ పేజీలు : 4

## భద్రాచలం కోర్టును సందర్శించిన హైకోర్టు జడ్జి



*భద్రాచలం, మార్చి 9 ప్రజాజ్యోతి*

భద్రాచలం జూడిషియల్ కోర్టును ఆదివారం తెలంగాణ హైకోర్టు జడ్జి సురేపల్లి నంద సందర్శించారు. తొలుత హైకోర్టు జడ్జి పోలీసుల నుంచి గౌరవవందనం స్వీకరించారు. అనంతరం కోర్టు ఆవరణలో మొక్కను నాటి కోర్టు పరిసరాలను పరిశీలించారు. న్యాయ వ్యవస్థకు సంబంధించి భద్రాచలం జడ్జిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం జడ్జి శివనాయక్, ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి.చైతన్య, పట్టణ ఎస్సైలు విజయలక్ష్మి , మధుప్రసాద్లు పాల్గొన్నారు.



# అంతరించిపోతున్న....
# ప్రకృతి పండ్లు!

- సహజ సిద్ధంగా లభ్యం
- పండ్లు, పాలు, మొర్రి, తునికి, ఇప్ప పూలు
- వేసవిలో గిరిజనులకు ప్రధాన ఆదాయ వనరులు

మారుమూల అటవీ ప్రాంత ప్రజలకు వేసవికాలం అడవుల్లో లభించే పండ్లే ప్రధాన ఉపాధి. అటవీ ప్రాంతాల్లో ఈ సీజన్ లో పలు రకాల పండ్లు లభిస్తాయి. సమీప గ్రామాల్లోని గిరిజనులు తెల్లవారుజామున అడవికి వెళ్లి వివిధ రకాల పండ్లను సేకరించి గ్రామాల్లో విక్రయిస్తారు. పాల, మొర్రి, తునికి, ఇప్పపువ్వులతో పాటు తునికాకు, చీపురు పుల్లలను సేకరిస్తారు. మండు వేసవిలో సహజ సిద్ధంగా లభించే అడవి పండ్లు అందరికీ ఆరోగ్యాన్ని పంచుతాయి.

2 లో..

◆ ఇల్లందు, ప్రజాజ్యోతి





### ప్రజాజ్యోతి సారథ్యంలో...
# పాఠకుల చెంతన మరో అక్షర మణిహారం

### ఇండియన్ క్రానికల్ ఆంగ్ల పత్రికను ఆవిష్కరించిన..
### ప్రజాజ్యోతి జిల్లా యూనిట్ బాధ్యులు

*కొత్తగూడెం, మార్చి 9, ప్రజాజ్యోతి*

పాఠకులకు సంచనల మైన వార్తలు అందిస్తున్న ప్రజా జ్యోతి దినపత్రిక ఆంగ్ల పత్రిక ద్వారా అక్షర మణిహారాన్ని ప్రజల వద్దకు చేర్చింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఆదివారం ప్రజా జ్యోతి యాజమాన్యం ఆదేశాల మేరకు ప్రజా జ్యోతి దినపత్రిక అనుసంధానంగా ఉన్న ఇండియన్ క్రానికల్ అనే ఆంగ్ల పత్రికను ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా పనిచేసేవి వార్తాపత్రికలని ప్రజా జ్యోతి దినపత్రిక సారథ్యంలో రూపుదిద్దుకున్న ఇండియన్ క్రానికల్ ఆంగ్ల పత్రికను ప్రతి పాఠకుని వద్దకు చేర్చాలని ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు చేరే విధంగా సమస్యలపై సమర శంఖం పూరించాలని ఆకాంక్షించారు. అక్రమాలను అన్యాయాలపై ప్రత్యేక కథనాల ద్వారా పదునైన వార్తలు రాసి నిజాన్ని నిర్భయంగా తెలియజేసే బాధ్యతలను ప్రతి పాత్రికేయుడు ప్రయత్నించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా జ్యోతి ఆర్సి ఇన్చార్జులు భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజా జ్యోతి పాత్రికేయులు అందరూ పాల్గొన్నారు.



# ఇంకెన్నాళ్లు.. నత్తనడకన రోడ్డు అభివృద్ధి పనులు..?



**దుమ్ము ధూళి తో ఇబ్బంది పడుతున్న గ్రామస్తులు!**

**అధికారులు సైతం పట్టించుకోకపోవడం హాస్యాస్పదం!**

*టేకులపల్లి,మార్చి 09,ప్రజాజ్యోతి :*

మండలం కేంద్రంలోని దాసుతండ గ్రామంలో రోడ్డు అభివృద్ధి పనులు నత్త నడకన కొనసాగుతున్నాయి. ఈ పనుల వేగం కంటే నత్త నడికే నయమనిపిస్తుంది.పనులు ప్రారంభించి నెలలు గడుస్తున్నప్ప టికీ ఆశించిన రీతిలో పనుల్లో వేగం కనిపించడం లేదని గ్రామ ప్రజల ఆరోపిస్తున్నారు. రోడ్డు అభివృద్ధి పనులు చేపట్టడంలో అధికారులు కాంట్రాక్టర్ తీవ్ర నిర్లక్ష్యాన్ని వహిస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకని మా రోడ్డును పూర్తి చేయకుండా అసంపూర్తిగా ఆపివేయడం వెనక కారణమేమిటి అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.? కావాలని ఆపుతున్నారా? లేక మరి వేరే ఇబ్బందుల వల్ల ఆగుతున్నదా ఈ రోడ్డు ఈ ఒక్క రోడ్డుపై అధికారులు ఎందుకు దృష్టి పెట్టడం లేదని గ్రామ ప్రజలు వారి యొక్క ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యంతో కాంట్రాక్టర్ చెలగాడటం ఏమిటని గ్రామ ప్రజలకు ప్రశ్నిస్తున్నారు. విపరీతమైన దుమ్ము ధూళి, ద్విచక్ర వాహనాలకు ఈ యొక్క రోడ్డు వల్ల ఏర్పడినటువంటి గుంతల ద్వారా వాహనదారులు ప్రమాద బారిన పడుతున్నారని

మిగతా 2 లో...

## ఇంకెన్నాళ్లు.. నత్తనడకన రోడ్డు అభివృద్ధి పనులు..?



(మొదటి పేజీ తరువాయి...)

గ్రామ ప్రజల ఆరోపిస్తున్నారు. గత కొన్ని నెలలు, రోజులుగా ఈ రోడ్డును పెండింగ్లో ఉంచడం ఏమిటి అని ఈ రహదారిలో భారీ వాహనాలు తిరగడం ఒక విశేషం అయితే, ఈ భారీ వాహనాల ఎల్ఈడి లైట్లతో తీవ్రమైన ఇబ్బంది పడుతున్న ద్విచక్ర వాహన చోదకులు, ఒక రోడ్డుపై సింగరేణి అధికారులు, రోడ్డుకు సంబంధిత అధికారులు ఈ రోడ్డు వెంబడి బోడు తదితర గ్రామాలకు నిత్యం తిరుగుతూనే ఉంటారు అయినా గాని వారి కళ్ళకు ఈ రోడ్డు ఆవు పడటం లేదా అని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పాలకులు ప్రజా ప్రతినిధులు ఓట్ల సమయంలో ఓటర్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకుంటాం. ఎటువంటి ఇబ్బందున్న మేము మీ వెంట ఉంటామని భరోసా ఇచ్చిన ప్రజాప్రతినిధులు పాలకులకు రోడ్డు వల్ల ఇబ్బంది పడుతున్నామని దృష్టి సహకరించలేకపోవడం ఏమిటి అని వారు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత అధికారులు చొరవ చూపించి ఈ యొక్క రోడ్డు సమస్యను వెంటనే తీర్చివేయాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.రెండు రోజులు వెట్ మిక్స్ పనులు పూర్తి చేసిన అధికారులు మరలా ఆ పనులను గాలికి వదిలేశారు. దీంతో వెట్ మిక్స్ దుమ్ము ధూళి రోడ్డు పక్కన నివాసం ఉండే వారితో పాటు ఆ రోడ్డుపై ప్రయాణించే వాహనచోదుకులను ప్రయాణికులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. అంతేకాకుండా రోడ్డుపై వెట్ మిక్స్ లో పోసిన కంకర తేలి వాహనాల టైర్ల కింద పడి చింది ప్రజలకు తగులుతున్నాయి. అధికారుల సైతం పట్టించుకోకపోవడం ఏమిటి అని ఆస్యాస్పదంగా ఉంది గ్రామ ప్రజలు తెలుపుతున్నారు.

# అంతరించిపోతున్న ప్రకృతి పండ్లు!

**ఇల్లందు, మార్చి 9, ప్రజాజ్యోతి:** మారుమూల అటవీ ప్రాంత ప్రజలకు వేసవికాలం అడవుల్లో లభించే పండ్లే ప్రధాన ఉపాధి. అటవీ ప్రాంతాల్లో ఈ సీజన్ లో పలు రకాల పండ్లు లభిస్తాయి. సమీప గ్రామాల్లోని గిరిజనులు తెల్లవారుజామున అడవికి వెళ్లి వివిధ రకాల పండ్లను సేకరించి గ్రామాల్లో విక్రయిస్తారు. పాల, మొర్రి, తునికి, ఇప్పపువ్వులతో పాటు తునికాకు, చీపురు పుల్లలను సేకరిస్తారు. మండు వేసవిలో సహజ సిద్ధంగా లభించే అడవి పండ్లు అందరికీ ఆరోగ్యాన్ని పంచుతాయి. అడవులకు నిలయమైన జిల్లాల్లోని ఆయా మండలాల్లో అటవీ ప్రాంతాల్లో పలు రకాల పండ్లు లభిస్తాయి. ప్రకృతి పరంగా లభ్యమయ్యే ఇలాంటి పండ్లు పట్టణ ప్రాంతాల్లో చాలామందికి తెలియదు. అడవులు దగ్గరగా ఉన్న గ్రామీణ ప్రాంతాలు, మండల కేంద్రాల్లో మాత్రం నెల రోజులపాటు వీటి విక్రయాలు జోరుగా కొనసాగుతాయి. వీటిలో ఉండే పోషక విలువల గురించి తెలిసిన పల్లె జనం వీటిని కొనుగోలు చేస్తుంటారు. మనం తినే అన్ని ఆహార పదార్థాల్లో ప్రమాదకరమైన రసాయనాలను వినియోగిస్తున్న తరుణంలో ఇటీవల చాలామంది ఎలాంటి క్రిమి సంహారక రసాయనాలు వాడని ఆహార పదార్థాలను తీసుకోవడానికి ఆసక్తి చూపుతున్నారు. జిల్లాలో ఉన్న అడవుల్లో వేసవికాలంలో అటవీ పండ్లతో పాటు తునికాకు, చీపురు లాంటి అడవి ఉత్పత్తులను గిరిజనులు



నెలరోజుల పాటు సేకరించి ఆదాయం పొందుతుంటారు. అటవీ ప్రాంతంలో పాల పండ్లు, మొర్రి పండ్లు, విత్తనం మొర్రి పలుకులు (సారపప్పు), తునికి పండ్లు, ఇప్పపువ్వు విరివిగా లభ్యమవుతుంటాయి.

### గిరిజనులకు మంచి ఆదాయం..

అటవీ ప్రాంతంలో లభించే పలు రకాల పండ్లు, అటవీ ఉత్పత్తులు గిరిజనులకు ఆదాయ వనరులుగా ఉన్నాయి. అటవీ ప్రాంతంలో సేకరించిన వీటిని సాయంత్రం వేళల్లో సమీప గ్రామాలు, మండల కేంద్రాల్లో విక యిస్తూ జీవనోపాధి పొందుతుంటారు. వేసవికాలంలో సుమారు 45 రోజులపాటు లభించే ఈ అటవీ ఉత్పత్తులను గిరిజనులు స్వీకరించి రోజుకు రూ.300 నుండి 500 వరకు సంపాదించుకుంటున్నారు

### సేకరణలో పొంచి ఉన్న ప్రమాదం..

గిరిజనులు తెల్లవారుజామున 4



నుండి 5 గంటల ప్రాంతంలో ఆయా గ్రామాల సమీపంలోని అడవికి వెళ్లి వివిధ రకాల పండ్లు సేకరించే క్రమంలో ప్రమాదాల బారిన పడిన సంఘటనలు అనేకం ఉన్నాయి. పండ్లను సేకరిస్తున్న క్రమంలో ఒక్కోసారి అడవి పందులు, ఎలుగుబండ్లు, పాముల నుండి ప్రమాదాలు ఎదురవుతుంటాయి. ఇలాంటి సమయంలో పలువురు గాయపడిన సంఘటనలు అనేకం. పండ్లను తెంపే సమయంలో చెట్లపై నుండి పడి గాయాల పాలవుతుంటారు.

### అంతరించిపోతున్న వివిధ రకాల పండ్లు...

అడవులు రానూరానూ అంతరించిపోతుండడంతో వివిధ రకాల పండ్లు దొరకడం లేదు. దీంతో అనేక వ్యయ ప్రయాసాలకోర్చి సేకరించిన పలు రకాల పండ్లను చిన్న గ్లాస్ కు రూ.20 నుండి రూ.25, వాటర్ గ్లాస్ రూ.50కు విక్రయిస్తుంటారు. అయినప్పటికీ కొద్ది రోజులపాటు సహజ సిద్దంగా లభించే ఈ పండ్లతో ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంధనదంతో జనం కొనుగోలు చేస్తుంటారు. వేసవిలో ఉపాధి లభిస్తుంది. వేసవికాలంలో అడవిలో దొరికే పండ్లతో మాకు కొంత ఉపాధి లభిస్తుంది. తెల్లవారుజామునే అడవికి వెళ్లి అక్కడ దొరికే సహజ సిద్ధమైన పండ్లు తీసుకు వచ్చి విక్రయిస్తుంటారు.

### అంతరించిపోతున్న తునికి

తునికి చెట్లు బెరడుకు మార్కెట్ లో మంచి డిమాండ్ ఉండడం వల్ల స్మగ్లర్ల కన్ను తునికి చెట్లపై పడింది. దింతో ఇల్లందు, టేకులపల్లి, ములకలపల్లి, మణుగూరు, భద్రాచలం ఏరియాలలో ఆటవి ఉన్న చెట్లను నరికి కర్రను స్మగ్లింగ్ చేస్తున్నారు. దీనితో అటవీలో ప్రకృతి సహజ సిద్దంగా లభించే పేద వాడి ప్రోటీన్ ఫ్రూట్ అంతరించి పోతున్నాయి. ఇలాంటి వాటిపై సంబంధిత శాఖ అధికారులు దృష్టి సారిస్తే బాగుంటుందని ప్రజలు కోరుతున్నారు. ఏది ఏమైనా ప్రకృతి పండ్లు అంతరించిపోతున్నాయనేది వాస్తవం.

## ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సం వేడుకలు

**టేకులపల్లి, మార్చి09, ప్రజాజ్యోతి :** మండలంలోని గంగారం పంచాయతీ సంపత్ నగర్ గ్రామంలో స్వయంభుగా వెలిసిన గిరిజన బాలాజీ ఆలయంలో ఆదివారం ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం మహోత్సవ వేడుకలను నిర్వహించారు . కొండపల్లి గోపాలరావు కిషన్ రజిత దంపతులు నిర్వహణ ముఖ్య అతిథిగా పాల్గొన్న గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాంకుడోత్ హాథిరామ్ నాయక్ విశిష్ట అతిథిగా మున్సిపల్ కమిషనర్ అలివేలు మంగతాయారు. డి ఆర్ డి ఓ పీడీ శ్రీనివాసులు హాజరై అంగరంగ వైభవంగా గిరిజన బాలాజీ స్వామివారి కళ్యాణం తిలకించారు. శ్రీ రంగం అజయ్ సాయి చక్రి శ్రీ రంగం విజయ్ సాయి చక్రి పండితులచే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి మండలం ఆళ్లపల్లి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి పూజలో పాల్గొని మొక్కు లు తీర్చుకున్నారు అనంతరం కళ్యా ణం తిలకించారు తీర్థ ప్రసాదాలు స్వీకరించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు ఉపాధ్యాయులు నాయకులు ఇస్లావత్ బాలు నాయక్,బానోత్ మోహన్ ,సోమ్లు నాయక్ ,బీజేపీ జిల్లా నాయకులు బాలాజీ నాయక్, మండల అధ్యక్షులు శంభు నాయక్, నగేష్ ,బాలు, మహిళలూ ,యువతి యువకులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.



## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**టేకులపల్లి, మార్చి 09, ప్రజాజ్యోతి :** టేకులపల్లి మండల కేంద్రంలోని కుప్ప స్వామి కాలనీలో లలితా దేవి గ్రూప్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి మహిళలు ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మహిళలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.మహిళ మణులకు వారు శాలువాలతో సన్మానించారు. మహిళలు వివిధ నృత్యాలతో సందడి చేశారు.

## అతివేగంగా బైక్ డ్రైవ్ చేస్తూ చెట్టును ఢీ కొట్టడంతో ఒకరు మృతి

**టేకులపల్లి, మార్చి9, ప్రజాజ్యోతి:** శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తున్న ఇద్దరు యువకులు బైక్ అతివేగంగా డ్రైవ్ చేసి చెట్టును ఢీ కొట్టడంతో ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలో తుమ్మలచెలక స్టేజీ దగ్గరలో చోటు చేసుకుంది. వివరాలలోకి పోతే సింగరేణి మండలం ఉసిరికాయపల్లి గ్రామానికి చెందిన జోగ వంశీ(22), పి.ప్రవీణ్ అనే ఇద్దరు యువకులు టేకులపల్లి మండలం తుమ్మలచెలక శుభకార్యానికి వెళ్ళి వస్తున్న క్రమంలో మధ్యాహ్నం 3.30గంటల సమయంలో బైక్ అతివేగంతో వస్తూ తుమ్మలచెలక స్టేజీ దగ్గర,పెద్దమ్మ తల్లి గుడి మూలమలుపు వద్ద చెట్టుకు ఢీకొని ఇద్దరికి తీవ్రగాయాలు అయి, స్థానికులు కొత్తగూడెం ప్రభుత్వ హాస్పటల్ కు తరలించారు. ఇద్దరిలో వంశీ అనే యువకుడు మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. ప్రవీణ్ తీవ్రగాయాలతో కొత్తగూడెం ప్రభుత్వ హస్పటల్లో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు.

## భద్రాద్రి లో అదనపు సెషన్స్ కోర్టు ఏర్పాటు చేయండి

### హై కోర్ట్ న్యాయమూర్తి ను కోరిన బార్ ప్రెసిడెంట్

**భద్రాచలం,మార్చి 9(ప్రజాజ్యోతి )** భద్రాచలం లో అదనపు సెషన్స్ కోర్టు ఏర్పాటు చేయలని భద్రాచలం పర్యటనకు వచ్చిన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి సూరేపల్లి నంద ను భద్రాచలం బార్ ప్రెసిడెంట్ కోట దేవదానం వినతి పత్రం అందజేశారు . భద్రాచలం లో అదనపు సెషన్స్ కోర్టు ఏర్పాటు ఆవశ్యకత వివరిస్తూ అందజేసిన వినతి పత్రం ను నిశితంగా పరిశీలించిన హైకోర్టు న్యాయమూర్తి సూరేపల్లి నంద వారం రోజుల్లో తగు నిర్ణయం తీసుకుంటానని హామీ ఇచ్చారు .వినతి పత్రం అందజేసిన వారిలో బార్ ప్రెసిడెంట్ కోట దేవదానం తో పాటు బార్ సభ్యులు పాల్గొన్నారు .



# ఆర్థిక,సామాజిక,రాజకీయ సమానత్వంపై మహిళలు ఉద్యమించాలి

**– పి ఓ డబ్ల్యు రాష్ట్ర నేత అందే మంగ పిలుపు**

*భద్రాచలం టౌన్, మర్చి 9(ప్రజాజ్యోతి ):*



మహిళలంతా సామాజిక రాజకీయ ఆర్థిక సమానత్వం పై మహిళలంతా ఉద్యమించాలని మహిళలపై జరుగుతున్న హింసలను తిప్పి కొట్టాలని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మంగ పిలుపునిచ్చారు.పి ఓ డబ్ల్యు జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఆదివారం భద్రాచలం పట్టణం లోని గిరిజన అభ్యుదయ భవన్ లో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సదస్సు పిఓడబ్ల్యూ జిల్లా నాయకురాలు కప్పల సూర్యకాంతం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఒక వేడుక కాదని, అది ఒక సెలవు దినం కాదని దాని వెనక ఒక కన్నీటి చరిత్ర ఉందని ఈనాటి మహిళా లోకం తెలుసుకోవాల్సిన అవసరం అన్నారు .నాడు గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయం మొత్తం దెబ్బతిని పరిశ్రమలకు పనికి వెళ్లిన వారిని శ్రమదోపిడి చేసి విశ్రాంతి తీసుకుంటే కూడా వేతనం కట్ చేసి ఇచ్చేవారని, ఈ శ్రమ దోబడి నుండి పుట్టిన పోరాట ఫలితమే అంతర్జాతీ యు మహిళా దినోత్సవం అని,మహిళలు ప్రపంచ వ్యాప్తంగా శ్రమదోపిడికి వ్యతిరేకంగా ఆడవారి ఓటు హక్కు కోసం, పని సమయం కోసం, మహిళా చట్టాల కోసం అనేక ఉద్యమాలు చేశారని వారు గుర్తు చేశారు. ఈనాడు మహిళలు కార్మికులు శ్రామికులు అనుభవిస్తున్న చట్టాలు ఏవైతే ఉన్నాయో ఆనాడు మహిళా పోరాటాల ద్వారా సాధించుకున్నాయని,నేడు అనేక చట్టాలు వచ్చినప్పటికీ ఇంకా శ్రమ దోపిడీ జరుగుతుందని పనిచేస్తున్న కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదని అన్నారు.శ్రమించే కార్మికులకు వారి శ్రమను గుర్తించకుండా ప్రభుత్వ ఫ్రీ పథకాలతో వారి శ్రమను పక్కదోవ పట్టిస్తున్నారని వారు అన్నారు. మరోపక్క మణిపూర్ ఛత్తీస్గడ్ జార్ఖండ్ లాంటి రాష్ట్రాలలో మహిళలను అర్ధనగ్నంగా ఊరేగిస్తూ హింసిస్తూ నడిరోడ్డుపై హత్య చేస్తున్నారని, ఆదివాసి గ్రామాలలో ఆపరేషన్ కగార్ పేరుతో మహిళలని ఊచ కోత కోస్తున్నారని, ఈ నిర్బంధాలపై వారి హక్కులపై ప్రశ్నించే మహిళ నేతలను విద్యావంతులను ఊపా,టాడా,రాజ ద్రోహం, అర్బన్ నక్సలైట్ ల పేరుతో కేసులు నమోదు చేస్తూ జైల్లో నిర్బంధిస్తున్నారని వారు అన్నారు.ఈ క్రమంలోనే అంతర్జాతీయ మహిళా దినోత్సవం చరిత్ర మనకి ఒక స్ఫూర్తి కావాలని ఆస్ఫూర్తితో మన హక్కులను మనం కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.పోరాడందే ఏది రాదని పోరాటమే ప్రతిదానికి ఒక మెట్టుగా ఉండాలని వారు అన్నారు. ఈనాడు సింగరేణి మరియు ఇతర పారిశ్రామిక రంగాలు అనేక లాభాల్లో ఉండటానికి కారణం మహిళల శ్రమ ఉందన్న విషయాన్ని ఈ యజమాన్యాలు గుర్తించాలని,ప్రభుత్వాలు తెలుసుకోవాలని, చట్టసభలలో కూడా మహిళలకు సమాన ప్రాతినిధ్యాన్ని కల్పించాలని ఆమె 77 ఏళ్ల స్వతంత్ర భారతంలో మహిళను ఒక అంగడి సరుకుగా వ్యాపార సరుకుగా చూస్తున్నారని ఇది తక్షణమే నిలిపివేయాలని ఆమె హెచ్చరించారు.అందుకే నిజమైన మహిళా దినోత్సవం అంటే కష్టానికి తగ్గ ఫలితం వచ్చిన రోజు మాత్రమే అని వచ్చిన లాభాలలో శ్రామికులకు వాటా ఇచ్చిన రోజేనని, ఈనాడు భూమి నుండి దివి వరకు జరిగే ప్రతి పనిలో మహిళల శ్రమ కూడా ఉందని గుర్తించాలని వారు అన్నారు.జరుగుతున్న నిర్బంధాలపై జరుగుతున్న శ్రమ దోపిడి పై మహిళలంతా ఐక్యంగా ఉద్యమించాలని మన హక్కుల కోసం నిలబడాలని వారు గుర్తు చేశారు.ఈ మహిళా దినోత్సవం సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు,భద్రాచలం డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్, పి ఓ డబ్ల్యూ భద్రాచలం డివిజన్ కార్యదర్శి సున్నం భూలక్ష్మి, అరుణోదయ జిల్లా సహాయ కార్యదర్శి జక్కం కొండలరావు, ఎమ్మార్పీఎస్ మండల నాయకురాలు లతా, పి ఓ డబ్ల్యు జిల్లా డివిజన్ మండల నాయకులు ఇర్ప సమ్మక్క,కారం శ్రీదేవి, కోట నాగమణి,రజిని, ఆదిలక్ష్మి,రాజమ్మ,కమల పాల్గొన్నారు.

# దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

**– హాజరైన జాతీయ అధ్యక్షులు బి.వి రాజు**

*భద్రాచలం టౌన్, మర్చి 9(ప్రజాజ్యోతి ):*



దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా మహిళల ఆటపాటలతో ఉత్సాహభరిత వాతావరణం లో కొనసాగాయి. ముందుగా జ్యోతి ప్రజ్వాలను జాతీయ అధ్యక్షులు బివి రాజు జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆటపాటలతో మహిళలు చిన్న పెద్ద తేడా లేకుండా ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా 60 సంవత్సరాలు నిండిన మహిళ మూర్తులను సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు అనంతరం పూజల లక్ష్మీ అధ్యక్షతన జరిగిన మహిళా ప్రతినిధుల సభలో జాతీయ అధ్యక్షులు బివి రాజు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని కోరారు. దేశంలో రాష్ట్రంలో మహిళలపై రోజురోజుకీ పెరిగిపోతున్న దాడులకు వ్యతిరేకంగా మహిళ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్నామని అదేవిధంగా మహిళా సాధికారికత కోసం అనేక రూపాలలో సహాయ సహకారాలు అందిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రధానంగా ఒంటరి మహిళలకు అండగా దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ నిలిచి వారి సమస్యలపై వీలైనంతవరకు పనిచేస్తుందని తెలిపారు. మహిళలకు క్రీడా పోటీలు నిర్వహించడంతో పాటు అనేక రకాల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తుందని అన్నారు. దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షురాలు అయిన పూజల లక్ష్మి సంఘాన్ని బలోపేతం చేయడానికి శక్తివంచన లేఖన కృషి చేస్తుందని ఆమె బాటలో మహిళలందరూ పైనుంచి సంఘం అభివృద్ధికి పాటుపడాలని మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలందరూ సుఖ సంతోషాలతో గడపాలని ఉద్దేశంతో దిశ ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులతో పాటు భారీ సంఖ్యలో మహిళలు పాల్గొని ఆటపాటలతో ఉత్సాహంగా గడిపారు. అనంతరం జిల్లా అధ్యక్షురాలు అయిన పూజ లక్ష్మికి జ్ఞాపక బివి రాజు అందించారు

# భద్రాద్రి మహిళలకు నారీ రత్న అవార్డు బహుకరణ

**– విజయవాడలో శ్రీ శ్రీ కళావేదికగా అవార్డు బహుకరణ**

*భద్రాచలం టౌన్, మర్చి 9(ప్రజాజ్యోతి ):*

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సాహితీ సాంస్కృతిక సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదిక ఆమెకు వందనం కార్యక్రమాన్ని విజయవాడలో నిర్వహించి వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళలకు నారీ రత్న అవార్డును అందించారు. ఆ సంస్థ సీఈవో కత్తి మండ ప్రతాప్, జాతీయ మహిళా అధ్యక్షురాలు చిట్టి లలిత భద్రాచలం నుంచి ఏడుగురు మహిళలను నారీ రత్న అవార్డుకి ఎంపిక చేశారు. వీరిలో ఉపాధ్యాయులుగా, సాహితీ సమా జ సేవలు చేస్తూ, శ్రీశ్రీ కళావేదిక జిల్లా కన్వీనర్గా విశేషమైన సహకారం అందిస్తున్న మరింగంటి పద్మావతి, కవయిత్రిగా ప్రతిభను కనబరుస్తూ శ్రీ శ్రీ కళావేదిక ప్రధాన కార్యదర్శిగా సేవలు అందిస్తూ చక్కని తోడ్పాటు చేస్తున్న కత్తి కనకదుర్గ, భద్రాద్రి గాన కోకిలగా సంగీత బోధకురాలుగా సినీ నేపథ్య గాయకురాలుగా ప్రతిభ కనపరుస్తున్న కే. వాణి జయరామ్, ఉపాధ్యాయురాలిగా బాధ్యత లు నిర్వహిస్తూ, అభ్యుదయ కవిత్వంతో సమాజాన్ని చైతన్య పరుస్తు శ్రీ శ్రీ కళా వేదిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా అధ్యక్షురాలుగా సేవలో అందిస్తున్న , భద్రాచలం పట్టణంలో అద్భుతమైన ప్రతిభను కనబడుతూ సినీ పాటల రచయిత్రిగా పేరుపొందిన బెల్లంకొండ దుర్గా కోమలి, మోటివేషనల్ స్పీకర్ గా,ఉపాధ్యాయురాలుగా, భద్రాచల ప్రాంత అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కమిటీ మెంబర్ గా ఉద్యమాల్లో పాల్గొంటూ శ్రీ శ్రీ కళావేదిక కార్యక్రమాల కు తన సేవలు అందిస్తున్న ఎర్రంశెట్టి పూర్ణిమ కి సాహితి కళారంగాలకు ఎనలే ను సేవలందిస్తున్నందుకు గాను భద్రాద్రి మహిళలకు శ్రీ శ్రీ కళా వేదిక నారీ రత్న అవార్డును ప్రకటించింది. భద్రాచలం పట్టణంలో ఉంటూ సాహితీ కళారంగాలకు ఎనలేని సేవలు అందిస్తూ నారీరత్న అవార్డును స్వీకరించిన ప్రతిభావంతులను సేవాతత్పురులకు భద్రాచల పట్టణ ప్రముఖులు, సాహితీవేత్తలు శుభాకాంక్షలు తెలిపారు.



# అభివృద్ధి పనులకు నేడు శంకుస్థాపనలు

*ఇల్లందు, మార్చి 9, ప్రజాజ్యోతి:*



మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి కొరకు రూ. 3 కోట్ల నిధులు మంజూరు కాగా నేడు ఎమ్మెల్యే కోరం కనకయ్య శంకుస్థాపనలు చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, ఇల్లందు మాజీ వైస్ ఎంపీపీ మండల రాము తెలిపారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఉదయం 8 గంటలకు బుజ్జాయిగూడెం, 9 గంటలకు రాఘబోయిన గూడెం, 11 గంటలకు సత్యనారాయణపురం, 12 గంటలకు మామిడి గుండాల గ్రామాల్లో పర్యటిస్తారన్నారు. భోజనం అనంతరం 2 గంటలకు సిసి రోడ్లకు శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు.

# కన్నులపండువగా రామయ్య నిత్య కల్యాణం





*భద్రాచలం, మార్చి 9 (ప్రజాజ్యోతి):*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ఆదివారం అంతరాలయంలో మూలవరులకు 108 స్వర్ణపుష్పాలతో అర్చన అర్చకులు జరిపారు. అంతరాలయంలోని ధృవమూర్తులకు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఈ అభిషేకంలో పాల్గొన్న భక్తులు మురిసిపోయారు. అర్చకులు తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యపూజలు 1 భక్తిశ్రద్ధలతో జరిపారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణమూర్తులను ప్రాకార మండపానికి తీసుకువచ్చి శాస్త్రోక్తంగా నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

# భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న హైకోర్టు జడ్జి



*భద్రాచలం, మార్చి 9 ప్రజాజ్యోతి*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామివారిని హైకోర్టు జడ్జి సురేపల్లి నంద ఆదివారం దర్శించుకున్నారు. తొలుత జడ్జికి ఆలయ అర్చకులు, అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ధ్వజస్తంభం వద్ద పూజలు నిర్వహించి గర్భగుడిలో రామయ్యకు పూజలు చేశారు. అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయంలోని ఉప ఆలయాలు శ్రీలక్ష్మీతాయారు, అభయాంజనేయస్వామి ఆలయాలను దర్శించి పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఆలయ విశిష్టతను ఆమెకు వివరించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో రమాదేవి, భద్రాచలం జడ్జి శివనాయక్. ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

## నేడు ఐటీడీఏలో గిరిజన దర్బార్

*భద్రాచలం, మార్చి 9 ప్రజాజ్యోతి*



భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం గిరిజన దర్బార్ నిర్వహిస్తున్నట్లు భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఆదివారం తెలిపారు. ఈ గిరిజన దర్బార్ 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో జరుగుతుందని, అన్నిశాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని తెలిపారు. గిరిజనులు వారి సమస్యలకు సంబంధించి అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదులు అందజేయాలని తెలిపారు.

## రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

*టేకులపల్లి, మార్చి 09,ప్రజాజ్యోతి :*

అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్‌లను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పోగుల సురేష్ తెలిపారు.ఎస్ఐ తెలిపిన వివరాలు ప్రకారం కారకొండ క్రాస్ రోడ్ వద్ద ఆదివారం ఉదయం వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ముర్రేడు వాగు నుంచి ఇసుక తీసుకొస్తున్న రెండు ట్రాక్టర్లను ఆపి అనుమతులు ఉన్నాయా లేవా అని అడగగా డ్రైవర్ లేవని సమాధానం చెప్పగా డాక్టర్లు స్వాధీన పరుచుకుని పోలీస్ స్టేషన్ తరలించి రెండు డాక్టర్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## దూలుగొండ తల్లి జాతర తేదీలు ఖరారు

*ఇల్లెందు, మార్చి 9, ప్రజాజ్యోతి:*

ఈసం వంశీయుల ఇలవేల్పు దూలుగొండ తల్లి జాతర ఈనెల 19, 20, 21, తేదీలలో గుండాల మండలం రోల్లగడ్డ గ్రామంలో వైభవంగా జరుగుతుందని జాతర నిర్వహణ కమిటీ, తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈసం నరసింహరావు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వచ్చి ఇంటి దైవాన్ని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుని కోరికలు తీర్చుకోవాలని కోరారు. రోల్లగడ్డ గ్రామంలో క్రీడ పోటీలు వాలీబాల్, ఆదివాసి సంస్కృతి, సాంప్రదాయ కార్యక్రమాలు ఉంటయన్నారు. దూలుగొండ తల్లిని గద్దెలెక్కించే సమయంలో ఎదురీతలు కార్యక్రమంలో తల్లి మహిమలను అందరం చూడవచ్చని, ఆదివాసిలు, ఇతర ప్రజలందరూ కూడా ఈ జాతరకు వచ్చి మొక్కులు చెల్లించుకుని కోరికలు తీర్చుకోవాల్సిందిగా కోరారు.



## భద్రాద్రి కొత్తగూడెం మహిళా ఉత్పత్తులకు హైదరాబాద్ లో విశేష ఆదరణ





**కలెక్టర్ ఆలోచనతో నాలెడ్జి సిటీలో మహిళా ఉత్పత్తుల ప్రదర్శన.**

**ఆకర్షణీయమైన ప్యాకింగ్ తో మహిళా ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్.**

**భద్రాద్రి కొత్తగూడెం మహిళా సంఘాలకు మార్కెటింగ్ లో కొత్త మార్గదర్శకం.**

**కొత్తగూడెం జిల్లా కలెక్టర్ మేదస్సుకు కృతజ్ఞతలు తెలిపిన జిల్లా మహిళా సంఘాలు**

*కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 9, ప్రజా జ్యోతి*

జిల్లా కలెక్టర్ జితేశ్.వి. పాటిల్ ఆలోచన మేరకు, "ఎక్స్ ప్లోర్ భద్రాద్రి కొత్తగూడెం" కార్యక్రమంలో భాగంగా ఈనెల 9న ఆదివారం హైదరాబాద్ మాదాపూర్ లోని నాలెడ్జి సిటీలో ఓ ఆర్గనైజేషన్ నిర్వహించిన "రన్ ఫర్ హర్ అనే కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి మహిళలు పాల్గొని తమ ఉత్పత్తులను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో 10 కిలోమీటర్లు, 5 కిలోమీటర్లు, 3 కిలోమీటర్ల రన్ నిర్వహించారు, ఇందులో సుమారు 1000 మంది మహిళలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి మహిళలు స్వయంగా తయారుచేసిన కరక్కాయ టీ పౌడర్, తేనే, ఫ్లేవర్ తేనే, విప్ప పూలు, విప్పనూనె, మిల్లెట్స్ తో తయారుచేసిన మిల్లెట్ బిస్కెట్స్, గిరి ప్రొడక్ట్స్ అయిన సబ్బులు, న్యూట్రి మిక్స్ ,డ్రైమిక్స్ వంటి వివిధ ఉత్పత్తులు ఆకర్షణీయమైన ప్యాకింగ్ లో ప్రదర్శించబడ్డాయి. వాటి ఆకర్షణీయమైన ప్యాకింగ్ సందర్శకులను విశేషంగా ఆకర్షించింది.ఈ ఉత్పత్తులను ఈవెంట్ లో పాల్గొన్న సాఫ్ట్ వేర్ ఉద్యోగులు, వైద్యులు, వివిధ రంగాల్లో ఉన్న మహిళలు విశేషంగా కొనుగోలు చేసి ప్రోత్సాహం చూపించారు.జిల్లా కలెక్టర్ జితేశ్.వి. పాటిల్ ఆలోచనకు మహిళా సంఘాల ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగ జ్యోతి ( డి పి ఎం,)వెంకయ్య ఏపిఎం ) తదితరులు పాల్గొని మహిళల ఉత్పత్తులకు ప్రోత్సాహం అందించారు.

## జాతీయ మాల మహానాడు మహిళా జిల్లా కమిటీ ఎన్నిక

**– అధ్యక్ష, కార్యదర్శులుగా... బోడ దివ్య,మద్దేటి జయ.**

**– సంఘం బలోపేతం కోసం శక్తి వంచనమేర పనిచేస్తాం... దివ్య,జయ**

*బూర్గంపహాడ్, మార్చి 9, (ప్రజా జ్యోతి ):*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాతీయ మాల మహానాడు మహిళా సంఘం అధ్యక్ష, కార్యదర్శులుగా బోడ దివ్య, మద్దేటి జయ లను నియమించినట్లు జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణ మూర్తి తెలిపారు.ఈ మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక నియోజకవర్గంలోని బూర్గంపహాడ్ మండలం,కృష్ణ సాగర్ గ్రామంలో జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఏడెల్లి గణపతి అధ్యక్షతన జరిగిన జాతీయ మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి జిల్లా మహిళా సంఘం అధ్యక్ష కార్యదర్శులను నియమించారు.ఈ సందర్భంగా ఆయన జిల్లా అధ్యక్షురాలుగా పినపాక నియోజకవర్గం లోని బూర్గంపహాడ్ మండలం కృష్ణ సాగర్ గ్రామానికి చెందిన బోడ దివ్య ను జిల్లా అధ్యక్షురాలుగా,జిల్లా ప్రధాన కార్యదర్శిగా భద్రాచలం నియోజకవర్గం,భద్రాచలం పట్టణానికి చెందిన మద్దేటి జయలను నియమించినట్లు ఆయన తెలిపారు.వీరి ఇరువురు గత ఐదు,ఆరు సంవత్సరాలుగా జాతీయ మాల మహానాడుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బలోపేతం కోసం కృషి చేశారని కొనియాడారు.అనంతరం నూతన అధ్యక్ష కార్యదర్శులు దివ్య,జయ మాట్లాడుతూ తమపై నమ్మకంతో అధ్యక్ష,కార్యదర్శులు గా నియమించిన జిల్లా అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే జాతీయ మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు అద్దంకి దయాకర్, రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, జాతీయ కార్యదర్శి, జిల్లా ఇన్ ఛార్జ్ అసోద భాస్కర్ ఆదేశాల మేరకు జిల్లాలో జాతీయ మాల మహానాడు సంఘాన్ని పటిష్టం చేయడం కోసం శక్తి వంచన మేర కృషి చేస్తామని వెల్లడించారు.అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జాతీయ మాలమహానాడు ను బలోపేతం చేసే దిశలో భాగంగా జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా పర్యటించి నూతన కమిటీలను నియమిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్ల మాల మహానాడు అధ్యక్షులు తోటమల్ల గోపాలరావు, సీనియర్ నాయకులు బేతం బాబు, ఆన్తోటి నాగరాజు, ఉసిల్ల రాజేష్,గడేసుల జ్యోతి, గడేసుల మాధవి, బల్ల చంద్రకళ, నల్ల సరోజిని, ఎడ్ల మేరీ, పిల్లి సుశీల, ఉండేటి సుగుణ, పిల్లి పుష్ప, గుర్రం సావిత్రి, ఉల్లోజు కుమారి, గడేసుల సామ్రాజ్యం, కందుకూరి చిన్నక్క, సర్వేశ్వరరావు,బల్ల సందీప్, ఎడ్ల రాజు, ఎడ్ల శ్రీను,పిల్లి నాని, బొజ్జ ప్రేమలత,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనతో అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు

**–సొంత పార్టీ ఎమ్మెల్యేలే ముఖ్యమంత్రి పేరును మర్చిపోతున్నారు.**

**–కాంగ్రెస్ వస్తే కష్టాలు కొనితెచ్చుకున్నట్లే అని ప్రజలకు అర్ధమవుతోంది.**

**–విలేకరుల సమావేశంలో ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు**

*భద్రాచలం, మార్చి 9 (ప్రజాజ్యోతి):*



రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనతో అన్నివర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు మండిపడ్డారు. ఆదివారం పట్టణంలోని నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సొంత పార్టీ ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి పేరును కూడా మర్చిపోతున్నారని, కాంట్రాక్టర్ కమీషన్లు, ఇసుక దందాలే కాంగ్రెస్ ప్రభుత్వానికి పనితీరుగా మారాయని, రాష్ట్రంలో ఏ గ్రామంలో కూడా 30శాతం పైగా రైతురుణ మాఫీ కాలేదన్నారు. కాంగ్రెస్ వస్తే కష్టాలు కొనితెచ్చుకున్నట్లే అనేది ఇప్పటికే ప్రజలకు అర్ధమైందని, మళ్లీ పల్లెల్లో పాతరోజులు దర్శనమిస్తున్నాయన్నారు. యూరియా బస్తాల కోసం చెప్పులు లైన్లో పెట్టి నిలబడాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. తెలంగాణ ఏర్పడక ముందు హైదరాబాద్ నగరంలో ఒక్క వాటర్ ట్యాండు కూడా లేదని, తెలంగాణ ఏర్పడిన పదేళ్ల తర్వాత కేసీఆర్ హయాంలో ఎటుచూసినా వాటర్ ట్యాంకులు దర్శనమిచ్చి మంచినీటి ఎద్దడి తలెత్తేది కాదన్నారు. కాంగ్రెస్ హయాంలో గోదావరి పరివాహక ప్రాంతంలో పసుక వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోందని, ఇసుక మాఫియా మీద ఉన్న ప్రేమ ప్రజల మీద కాంగ్రెస్ సర్కార్కు లేదన్నారు. రూ. 2వేల పింఛన్ రూ.4వేలకు పెంచుతామని చెప్పి పింఛను పెంచే ఆలోచన లేకుండా కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. రాష్ట్ర సచివాలయం ఎదుట కాంట్రాక్టర్లు ఆందోళన చేపట్టారంటే తెలంగాణ రాష్ట్ర పరువు కాంగ్రెస్ ప్రభుత్వం నడిబజారులో పెట్టిందన్న చందంగా మారిందన్నారు. రాష్ట్రంలో పేద గర్భిణులకు కేసీఆర్ ప్రభుత్వంలో ఇచ్చిన కేసీఆర్ కిట్ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో వైఎస్ రాజశేఖరరెడ్డి ఏర్పాటు చేసిన ఆరోగ్యశ్రీ ,ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని కేసీఆర్ కొనసాగించారన్నారు. ఉత్తర తెలంగాణ అంతా నీళ్లు లేకుండా ఎండిపోతుందని, నీళ్ల కోసం మరో పోరాటం చేసే సమయం ఆసన్నమైందన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజల కష్టాలపై బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సిద్ధించిన బీఆర్ఎస్ పార్టీ 25 ఏళ్ల రజతోత్సవ వేడుకకు బీఆర్ఎస్ సిద్ధమవుతుందని, ఏప్రిల్ 27న లక్షలాది మంది మధ్య వరంగల్ నగరంలో బహిరంగ సభ జరగబోతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల పార్టీగా బహిరంగ సభ విజయవంతం చేయడానికి ప్రజలందరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ, బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, కో-కన్వీనర్ రేపాక పూర్ణచంద్రావు, మండల సీనియర్ నాయకులు కొల్లం జయప్రేమ్ కుమార్, తుమ్మలపల్లి ధనేశ్వరరావు, మండల నాయకులు అయినాల రామకృష్ణ, గోజుల వెంకట శ్రీనివాస్, చిట్టిమల్ల అనిల్, మహిళా నాయకులు పూజల లక్ష్మి, ప్రియాంకలు తదితరులు పాల్గొన్నారు.